ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


పనులను పరిశీలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి

దుండిగల్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. రహదారి మరమ్మతులను భౌరంపేట పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డితో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలతో రహదారులు అధ్వానంగా మారాయని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. భౌరంపేటలోని డీపీఎస్ స్కూల్ నుంచి ఎస్ఆర్ఆర్ హైట్స్ మీదుగా వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి జంక్షన్ వరకు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు అధ్వానంగా మారడంతో సొంత ఖర్చులు వెచ్చించి మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. ఎస్ఆర్ఆర్ హైట్స్ కాలనీ వాసులు అమరనాథ్, రవికిరణ్, శర్మ, రామ్ కుమార్, శ్రీనివాస్, కిశోర్, రఘు, సాంబిరెడ్డి, రాజేశ్, శ్రీకాంత్, కిరణ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

జీడిమెట్ల ఫాక్స్‌సాగర్‌లోకి కలుషిత జలాలు


మృతి చెందిన చేపలు

జీడిమెట్ల: జీడిమెట్ల ఫాక్స్‌సాగర్‌లో కలుషిత జలాలు చేరడంతో పెద్ద మొత్తంలో చేపలు చనిపోయాయి. చేపల పెంపకందారుల వివరాల ప్రకారం.. జీడిమెట్ల ఇండస్ట్రీయల్ ఏరియాకు ఆనుకొని ఉన్న ఫాక్స్‌సాగర్ చెరువులో ఓ వ్యక్తి సాండ్ బ్లాస్టింగ్, రంగుల అద్దకం పనులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో విడుదలవుతున్న రసాయనాలను చెరువులోకి వదులుతుండడంతో వాటి గాఢతకు చేపలు మృతిచెందుతున్నాయని పెంపకందారులు ఆరోపిస్తునారు. ఇప్పటికైనా ఇరిగేషన్, పీసీబీ అధికారులు సదరు పరిశ్రమ నిర్వాహకులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

కొలువుదీరిన గణనాథులు

* నియోజకవర్గవ్యాప్తంగా నవరాత్రులు షురూ
* ప్రత్యేక పూజలు అన్నదానాలు


వెంకట్రాయనగర్ ఎస్ఆర్ ఎవెన్యూలో పూజలు చేస్తున్న భక్తులు


జర్నలిస్ట్ కాలనీలో..


మెట్‌కానిగూడ వేంకటేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

నియోజకవర్గవ్యాప్తంగా గణేశ్ నవరాత్రులు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండపాల్లో తీరొక్క రూపాల్లోని గణనాథులను ప్రతిష్ఠించారు. శని, ఆదివారాల్లో నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో వినాయకుడు విశేష పూజలందుకున్నారు. ఆయా సంక్షేమ సంఘాల నాయకులు, మండల నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

– కుత్బుల్లాపూర్, జోన్ బృందం


ధూలపల్లిలో మాజీ సింగిల్‌విండో చైర్మన్..


జీడిమెట్ల గ్రాన్యుయెల్స్ కంపెనీలో..


షాపూర్‌నగర్‌లో గణనాథుడు..


కొంపల్లి వెన్‌సాయిలో పూజల్లో పాల్గొన్న మహిళలు..


కుత్బుల్లాపూర్ గ్రామం వేణుగోపాలస్వామి ఆలయంలో ..


పద్మానగర్ గాయత్రి అపార్ట్‌మెంట్‌లో..


బాలయ్యనగర్ పూజల్లో బస్తీవాసులు..


ఎన్‌సీఎల్ నార్త్ కాలనీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ..


జీడిమెట్ల గ్రామం మల్లికార్జునస్వామి ఆలయంలో..

వడ్డెర కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి


గ్రేటర్ అధ్యక్షుడిగా ఎన్నికైన స్వామికి నియామక పత్రం అందజేస్తున్న మారయ్య

నిజాంపేట్: వడ్డెర కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య అన్నారు. హైదరాబాద్ కార్యాలయంలో సంఘం ముఖ్య నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా దుండగుల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మారయ్య మాట్లాడుతూ కులస్తుల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రమాదవశాత్తు వడ్డెర కులస్తులు మృతి చెందితే రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో గౌరవాధ్యక్షుడు ముదంగుల గడయ్య, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కొమ్మరాజుల శేఖర్, సెక్రటరీ రమేశ్, రామకృష్ణ, శ్రీనివాస్, నవీన్, వెంకటేశ్, అఖిల్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు సన్మానం



మోతీనగర్: తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్‌ను అవంతినగర్‌లోని ఆయన నివాసంలో అవంతినగర తోట మాజీ కౌన్సిలర్ సీఎస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అవంతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ స్వామి, నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, నరసింహ, బాల్ రంగప్ప, భీం లింగప్ప, రాజ్‌కుమార్ గౌడ్, చక్రపాణి, వజ్రం, సత్యనారాయణ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ


టీపీసీసీ అధ్యక్షుడిని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


శాలువాతో సత్కరించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి తదితరులు

కుత్బుల్లాపూర్: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు సముచితస్థానం కల్పిస్తుందని, అందుకు మహేశ్‌కుమార్‌గౌడ్ ఉదాహరణ అని శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆయన సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నిజాంపేట్: మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి పట్నం సునీతారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంతరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు టీపీసీసీని మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

డబుల్ బెడ్రూం లబ్ధిదారుల సమావేశం


సమావేశమైన లబ్ధిదారులు

దుండిగల్: దుండిగల్‌లోని డబుల్ బెడ్రూంల సముదాయం వద్ద లబ్ధిదారులు ఆదివారం సమావేశమయ్యారు. కౌన్సిలర్లు జక్కుల కృష్ణాయాదవ్, శ్రీనివాస్ యాదవ్, అమరం గోపాల్‌రెడ్డి, ఆనంద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా లబ్ధిదారులు బ్లాక్‌ల వారీగా ఒక అసోసియేషన్, నూతన కమిటీలో క్రియాశీలకంగా వ్యవహరించే వారిని నియమించుకోవాలని, అలాగే సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గోపీ విష్ణు, కొండూరి రవి, నర్సింగ్, లక్కీరాం, బాబు, శ్రీనివాస్, మహేశ్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం


షాబుద్దీన్

సుభాష్‌నగర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయిబాబానగర్ అహ్మద్‌బస్తీకి చెందిన మహ్మద్‌షాబుద్దీన్ (75) ఆదివారం ఉదయం 8.30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల గాలించినా ఫలితం లేకపోయింది. షాబుద్దీన్‌కు మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇచ్చారు.. తీసుకున్నారు..!

* కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు కోసం ప్రభుత్వానికి 18.91 గుంటల గిఫ్ట్ డీడ్
* తర్వాత అధికారులకు తెలియకుండానే ఎక్చేంజ్ డీడ్
* అందులో నుంచే 847 గజాల స్థలం విక్రయం
* హైకోర్టును ఆశ్రయించిన పలువురు
* నోటీసులు జారీచేసిన న్యాయస్థానం


హైకోర్టు నోటీసులను కొంపల్లి మున్సిపల్ కమిషనర్‌కు అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

కుత్బుల్లాపూర్ : రోడ్డు కోసం ప్రభుత్వానికి గిఫ్ట్ డీడ్ చేసిన స్థలం మాయమైంది. కొంపల్లి మున్సిపల్ పరిధిలోని సుమారు రూ.11 కోట్ల విలువ చేసే రోడ్డు స్థలం కనిపించడం లేదు. కొంపల్లి సర్వే నంబర్199లో నాలుగు ఎకరాల్లో ఓ ప్రైవేట్ సంస్థ 69 విల్లాలకు పర్మిషన్ తీసుకున్నది. ఈ నేపథ్యంలో అప్రోచ్ రోడ్డు కోసం డాక్యుమెంట్ నంబర్ 4745/2016 తేదీ జూలై 14న అప్పటి గ్రామ పంచాయతీకి 18. 91 గుంటల స్థలాన్ని (2288 గజాలు) 40 ఫీట్ల రోడ్డు కోసం ప్రజల ఉపయోగార్థం గిఫ్ట్ డీడ్ ఇచ్చింది. అయితే అదే స్థలాన్ని మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సదరు బిల్డర్ కొంపల్లి మున్సిపాలిటీ అధికారుల ప్రమేయం లేకుండానే 2020 జూన్‌లో ఎక్చేంజ్ డీడ్ డాక్యుమెంట్ చేసుకోవడం విశేషం.

ఫిర్యాదుపై స్పందించకపోవడంతో హైకోర్టుకు..

కొంపల్లి మున్సిపల్ పరిధిలోని గిఫ్ట్ సెటిల్మెంట్ రోడ్డు కబ్జా విషయమై కమిషనర్ కు, హెచ్ఎండీఏ హైదరాబాద్ అధికారులకు కౌన్సిలర్ బైరి శ్రీవిద్య, మాజీ కౌన్సిలర్ సన్న శ్రీనివాస్ సెప్టెంబర్ 4వ తేదీ 2021 సంవత్సరంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇదే క్రమంలో 2022లో ఈ రోడ్డు స్థలంలోని 847 గజాల స్థలాన్ని సదరు యజమానులు ధూలపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తికి విక్రయించారు. ఈ విషయమై కూడా 21 జూన్ 2024న మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేయగా నోటీసు ఇచ్చి చేతులు దులుపుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో రోడ్డు స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. డబ్ల్యూ పీ నంబర్ 24549/2024 ప్రకారం పూర్తి విచారణ జరిపించి సంబంధిత అధికారులపై రోడ్డు స్థలాన్ని విక్రయించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గతంలో ప్రజల సౌకర్యార్థం వదిలివేసిన రోడ్డు స్థలాన్ని కాపాడాలని కోర్టును అభ్యర్థించారు. స్పందించిన హైకోర్టు రోడ్డు స్థలం విషయమై పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు 16 విభాగాలకు నోటీసులు జారీ చేసింది.



లేఅవుట్ కాపీలో మార్కు చేసిన రోడ్డు స్థలం

ఇప్పటికైనా మేల్కొనండి..

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు కబ్జా విషయమై శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరిని కాంగ్రెస్ నేతలు కలిసి హైకోర్టు ఉత్తర్వుల కాపీని అందజేశారు. రెండేళ్లుగా ఫిర్యాదు చేస్తుంటే పట్టించుకోలేదని.. హైకోర్టు నోటీసుల ద్వారానైనా మేల్కోండి అంటూ విన్నవించారు. కాంగ్రెస్ నేత జిమ్మీ దేవేందర్, గోపాల్ రెడ్డి, పూర్ణచందర్ రావు, సన్న శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్, సుదర్శన్ రెడ్డి తదితరులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

వాహనం ఢీకొని యువకుడి మృతి


రాధాకృష్ణ (ఫైల్)

దుండిగల్: వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ, కందిరీక ప్రాంతానికి చెందిన నీలం రాధాకృష్ణ (20) కొన్ని నెలల క్రితం నగరానికి వలస వచ్చాడు. గండిమైసమ్మలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కాగా ఈ నెల 7నే సాయంత్రం 6 గంటల సమయంలో గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని బావర్చీ హోటల్ వద్ద రోడ్డు దాటుతుండగా బహదూర్‌పల్లి నుంచి వచ్చిన బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఆధార్ కార్డు ఆధారంగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ధూలపల్లికి టీపీసీసీ అధ్యక్షుడి రాక

సుభాష్‌నగర్: నూతన పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ సోమవారం ధూలపల్లికి రానున్నారు. ఉదయం 9 గంటలకు ధూలపల్లిలోని అశోకా ఏలా మైసన్‌లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఇంట్లో అల్పాహార విందు చేయనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ వాహనాలకు జెండా ఊపి ప్రారంభిస్తారని పేర్కొనానరు. అనంతరం మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రెస్ మీట్ ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

సమస్యలు పరిష్కరించాలి

జగద్గిరిగుట్ట: సమస్యలు పరిష్కరించని పర్యటనలు ఎందుకని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేశ్ ప్రశ్నించారు. జగద్గిరిగుట్ట, గాజులరామారం డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షాల కారణంగా రోడ్లు గుంతలుగా మారాయని, దేవేందర్‌నగర్‌ను ఆనుకుని ఉన్న చెరువును పూడ్చడం వల్ల వర్షపు నీరు రోడ్లపై చేరుతుందన్నారు. ఈ విషయమై ఉప కమిషనర్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేస్తే వచ్చి చూసి వెళ్లారే తప్పా పరిష్కారా మార్గం చూపలేదన్నారు. ఇప్పటికైనా చెరువును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడు ప్రజాపాలన

కుత్బుల్లాపూర్: కూకట్‌పల్లి జోనల్ సర్కిళ్ల పరిధిలో ఈ నెల 9న (నేడు ప్రజాపాలన కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలు నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

బాలుడి ..


కిరణ్‌సాయి

నిజాంపేట్: మైనర్ బాలుడు అదృశ్యమైన ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పకు చెందిన అప్పన్న, కృష్ణవేణి దంపతుల కుమారుడు కిరణ్‌సాయి (13) ఏడో తరగతి చదువుతున్నాడు. ఆదివారం ఉదయం 6.30 గంటలకు బయటకు వెళ్లిన కిరణ్‌సాయి మధ్యాహ్నం వరకు ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు చుట్టు పక్కల, స్నేహితుల ఇండ్లలో వాకబు చేసినా ఆచూకీ తెలియరాలేదు. దీంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు, ప్రగతినగర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆదివారం పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చూడాలని, అలాగే చెరువు పైకి వచ్చిన వినాయక విగ్రహాలను వెంటనే నిమజ్జనం చేసేలా చూడాలని పోలీసు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీసీపీ సురేశ్, అసిస్టెంట్ డీసీపీ సత్యనారాయణ, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు, కూకట్‌పల్లి సీఐ ముత్తు, ఎస్ఐ రామకృష్ణ, మున్సిపల్ డీఈ తదితరులు పాల్గొన్నారు.